# ఏమని యందురే

*America Kokila*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here



రాధమ్మ శ్రీకృష్ణునితో వేళ గాని వేళ ఆడుచూ, పాడుచు, తుళ్ళుచూ, తూగుచూ తిరగడం, గిట్టని వాళ్ళు, తమతో కృష్ణుడు తిరుగట లేదే అని అసూయగల వారు, రాధమ్మపై రక రకాల ప్రచారాలు చేస్తున్నారని విన్న చెలి, రాధను యిలా హెచ్చరిస్తోంది:

పల్లవి: ఏమని యందురే అతివలు కూడి,
భామినులతో తమ బుగ్గ నొక్కుకొని ||ఏమని||

అనుపల్లవి: శ్యామునితో నీ సరస విలాసము,
కొమ్మలు వింతగు కవితలు అల్లి! ||ఏమని||

వయ్యారముగ వనితలు గుమికుడి
నయగారముగ నాల్కలు తిప్పి,
సయ్యాటలు నీ సరసపు మాటలు,
నెయ్యము మరచి నలుగురి లోన. ||ఏమని||

చిలవలు పలవలు చేసి నీ చేష్టలు,

కులుకుచు గుబ్బలు కదలగ నడచుచు,

బెళుకులు చూపి భామినులందరు,

తళకులు పూసి తెగ నవ్వెదరే. ||ఏమని||

అక్కసు జూపక అంగన లందరు,
చిక్క బట్టి చెవి దొరకిన వారిది,

కుక్కు చుంటిరే కర్ణము లందు

నిక్కము నమ్మవే నీపై దోషము. ||ఏమని||

రచన: అమెరికా కోకిల

Post your comments on this article